కథ



కొన్ని కొన్ని పరిచయాలు చెక్కు చెదరవు. చరిత్ర పుటల్లో జ్ఞాపకాల పొదరింటిలో నిక్షిప్తమై మనుగడ సాధిస్తూనే ఉంటాయి. కాలగమనంలో ఒక్కసారిగా వెలికి వస్తూ గతం తాలూకు పుటల్ని గుర్తుకు తెచ్చి ఆలోచనలకు పదునుపెడుతూ ఉంటాయి.

అప్పుడు సంతోషింపదగ్గ తీపి వాస్తవాలుగాని, ఒళ్లు జలదరింపజేయగల చేదు నిజాలుగాని మనిషిని ప్రభావితం చేయగల్గుతూనే ఉంటాయి.

# కాలాంతరాలు

వడలి రాధాకృష్ణ



ఈ సచరాచర జీవరాసులలో తల్లిని సృష్టించడంలో జీవశాస్త్రం (బయోలజీ) వహించే పాత్ర కనీసమే!
- [illegible]

ఇంకో గంటలో పెళ్లి కార్యక్రమం ముగుస్తుంది. తర్వాత మీరు మా ఇంటికి తప్పక వస్తున్నారు. కనీసం కాఫీ అయినా తీసుకు వెళ్లరు ! నవ్వువచ్చిందినాకు. ఎందుకంటే అతగాడునన్ను 'మీరు' అని సంభోదించి నందుకు వల్మీకి నాకు బాల్యస్నేహితుడు. చాలామంది లాగే నేను కూడ ఉద్యోగవేటలో పొరుగూరుకు పారిపోయి బాల్యాన్ని, బాల్య స్నేహితుల్ని మర్చిపోయాను.

ఇప్పుడు మా ఆఫీసులో పనిచేసే ఫ్రెండ్ కొడుకు పెళ్లి పుణ్యమా అంటూ ఇక్కడకు రావడం జరిగింది. కనీసం ముప్పై సంవత్సరాల క్రితం నాటి పరిచయం మాది. మామధ్య చాలాపెద్ద గ్యాప్ వచ్చేసింది. దానితో నన్ను 'మీరు' అని సంభోదిస్తున్నాడు.

అప్పట్లో మా అగ్రహారానికి రాజ పౌరాహితుడు మా నాన్నేకావడంతో ఆవాసనలు నాకు బాగా అంటాయి. తెల్లవారు జామున నాలుగు గంటలకే నన్ను నిద్రలేపేసేవాడు. ఎముకలు కొరికేసే చలి అయినా సరే కనికరం జూపించేవాడుకాదు నాన్న. ఆ ప్రాతః సమయంలో మంత్ర పఠనం చేస్తే స్వరం తప్పదని ఆయన భావన.

ఒక్కోసారి లేవలేను అని మొరపెట్టేవాణ్ణి. చల్లని నీళ్లు తెచ్చి ముఖం మీద చల్లేవాడు. అతిబలవంతం మీద లేవక తప్పేదికాదు. నా సహాధ్యాయ వల్మీకి ఉదయాన్నే నాన్న నాల్గుగంటలకే పాఠం ప్రారంభి స్తాడంటే మూడు యాభైకే వచ్చి అరుగుమీద కూర్చునే వాడుతను.

పురుష సూక్తం, శ్రీ సూక్తం, నమకం, చమకం, లఘున్యాసం ఇత్యాది పూజా క్రతువులన్నీ వల్మీకి నాన్నదగ్గర నేర్చుకున్నవే.


పెళ్లిలో పురోహితుడు 'మహాసంకల్పం' చెబుతున్నారు. యాంత్రికంగా పెళ్లికివచ్చి దీవించి పోవడమేగాకుండా ఆ మంత్రధ్వనిలో కించిత్తు ప్రవేశము ఉన్న వాణ్ణికాబట్టి కొంత అటుగా దృష్టిమరల్చాను.

కాలానుభవం బట్టి నాన్నద్వారా నేర్చుకోగల్గిన మంత్రాలు చాలా వరకు ఈ ముప్పై సంవత్సరాల యాంత్రిక జీవితంలో మరచిపోయినా అక్కడక్కడ అనుధాత్త ఉదాత్తాలు గుర్తుకువచ్చి కొంత ఆనందాన్ని మరింత అను భూతిని పొందగల్గుతున్నాను.

ముహూర్తానికి ముందర మహా సంకల్పం తరువాత 'చూర్ణిక' కూడ శ్రావ్యంగా వల్లిస్తున్నాడాయన. మధ్యలో అందరికి అక్షింతలు పంచి తానుకూడా అందుకుంటున్నాడు వల్మీకి. ఇద్దరి స్వరం చక్కగా కలవడంతో మంత్రాల విన సొంపుగా ఉన్నాయి.

మా నాన్న, వల్మీకి చిన్ననాటి ఆ రోజులు స్ఫురణకు వచ్చి మేనుపులకించింది.

మా ఊరి శ్రీరామ లింగేశ్వరస్వామి దేవాలయంలో అర్చకులైన దేవయ్యగారి కొడుకు వల్మీకి. కేవలం అర్చకత్వం మీదే ఆధారపడి జీవితాన్ని నెట్టుకొస్తు ఉంటే వాడాయన. ఆ





తు బయటికి వెళ్లేటప్పుడు లేలేత చేతులు వూపుతూ. 'టాటా' చెప్పే పిల్లలని. వదలలేక. వీడలేక వాళ్లని సాగనంపే తల్లిదండ్రులని అర్థం చేసుకుంటేనే గాని. మానవ స్వభావం మనం కూలంకషంగా ఆకళించుకోలేం. - [illegible]

దేవాలయానికి ఉన్న పది ఎకరాల మాగాణి పొలం మీదే అంతా ఆధారం. బ్రతుకు గడవడం వాళ్లకి చాలకష్టంగా ఉండేదని అప్పుడప్పుడూ అమ్మ చెప్తూ ఉండేది.

'రామతీర్థం పంతులు గారి పుణ్యమా అంటూ అప్పుడు నాకు, ఇప్పుడు మావాడికి నాలుగు ముక్కలు అబ్బేయి. ఈ మాత్రంగానైనా నిలబడగలిగామంటే అంతా ఆయన చలవే! దేవయ్యగారు అప్పుడప్పుడూ అంటూండేవారు.

వాస్తవంగా చూస్తే దేవాలయంమీద దమ్మిడీ ఆదాయము ఉండేదికాదు. దానితో దేవయ్య, వల్మీకి గారలపరిస్థితి కడుదయనీయంగా అన్పించేది. కానీ ఇంటి విషయాలపైకి చెప్పుకొనే వారుకాదుపాపం.

'నీకన్నా వాడు నయం. చూడు నీకన్నా ఎన్ని పేజీల ముందుకు వెళ్లిపోతున్నాడో! పాఠం ఆపిన తర్వాత కూడ స్మార్తాన్ని చాలసేపు వల్లె వేస్తేనే గాని లేవడు. నువ్వు ఉన్నావ్ ఎందుకు! పాఠం ఎప్పుడు ఆపేస్తానా! ఎప్పుడు బయటకు పోదామా అన్న ధ్యాసే తప్ప!!

నాన్న చాల ఘాటుగానే హెచ్చరించేవాడు. కానీ మాది సనాతన కుటుంబమయినా. సాంప్రదాయక నేపధ్యమైనా చిన్నప్పటి నుండి ఆయన వాస్తవాలను భేరిజు వేస్తూనే ఉండేవాడు.

నాన్నతరం వేరు. నా తరం వేరు. గ్రామంలో తన మంచితనం అయితేనేమి, పాండిత్య ప్రతిభ కానీ అప్పట్లో నాన్నకు మంచి గుర్తింపు ఉండేది. రామతీర్థం పంతులుగారు ముహూర్తం పెట్టనిదే ఎవరూ ఏ విధమైన మంచి చేసేవారు కాదు.

అరవై ఇళ్ల బ్రాహ్మణ అగ్రహారంలో నిరంతరంగా లక్షపత్రిపూజలు జరిగేవి. ధనుర్మాస కార్యక్రమాలు జరుపబడేవి. కార్తీక మాస సమారాధనలు నిర్వహించేవారు. మాస శివ రాత్రులు, మహా శివరాత్రులు చాల వైభవంగా ఉండేవి. నా అలసత్వం వల్ల నయితేనేమి, శ్రద్ధ తక్కువవలనే కానీ, వల్మీకి నాకన్న ముందుండేవాడు. మంత్రాలు నేర్చుకోవడంలో చాల ఆసక్తిని కనపర్చేవాడు. నాకు మటుకు నాన్న పట్టుదల కారణంగానే అంతంగా చదివేవాడిని.

అరవై ఇళ్ల బ్రాహ్మణ అగ్రహారంలో నిరంతరంగా లక్షపత్రిపూజలు జరిగేవి. ధనుర్మాస కార్యక్రమాలు జరుప బడేవి. కార్తీక మాస సమారాధనలు నిర్వహించేవారు. మాసశివ రాత్రులు, మహాశివరాత్రులు చాల వైభవంగా ఉండేవి.

నా అలసత్వం వల్ల నయితేనేమి, శ్రద్ధ తక్కువవలనే కానీ వల్మీకి నాకన్న ముందుండే వాడు. మంత్రాలు నేర్చుకోవడంలో చాల ఆసక్తిని కనపర్చేవాడు. నాకు మటుకు నాన్న పట్టుదల కారణంగానే అంతంగా చదివే వాడిని.

'విశ్వం! మనసులో వినయం లేకపోతే అదిరాణించడం చాలా కష్టం. వల్మీకం చూడు. అప్పుడే శ్రీసూక్తం దాకా వచ్చేస్తున్నాడు. లఘువ్యాసం పుస్తకం చూసి చదవడం వచ్చేసింది....నువ్వు ఉన్నావ్ ఎందుకు. సంకల్ప క్రతువు చెప్పడానికే మీన మేషాల...

'........................'

నిజం విశ్వం! ఊరిపౌరోహితం నన్ను ఇంతకాలంబాగానే నిలబెట్టింది. దీనికి వారసత్వంకావాలనే అనుకుంటు న్నాను కానీ నువ్వు....

అప్పట్లో నాన్నంటే నాకు ఎంత గౌరవమో అంత చనువూ ఉండేది.

'ఇంగ్లీష్ చదువులో అవకాశాలెక్కువని బిక్షాలు మామయ్యగారి అబ్బాయి చెప్పాడు. పై చదువులు చదివి హైదరాబాద్‌లో ఇప్పుడు ఐదువేలు సంపాదిస్తున్నాడు.

అంత చిన్న వయసులోనే నా మనసు గ్రహించాడు నాన్న.

ఇంత ఆలంమీరు చేసింది చాలు. మన విశ్వాన్ని ఇంగ్లీషు చదువులకోసం ప్రోత్సహించండి. మీరు గమనిస్తున్నారో లేదోగాని మన అగ్రహారం అగ్రహారమంతా ఇంగ్లీషు చదువుల కోసం పట్నాలకి వలసబోతున్నారు.

నిరంతరం అమ్మపెట్టిన పోరు నాన్నలో చాలా మార్పు తీసుకొచ్చింది. బి.ఎస్సీ చదువుకొని హైదరాబాద్‌లో ఉద్యోగం సంపాదించుకున్నాడు. అప్పట్లో అమ్మానాన్నలు అగ్రహారంలో ఉన్నంతకాలం వెళ్లి చూసి వస్తూండే వాడిని. తర్వాత ఆ అవసరం లేకుండా పోయింది.

దేవుడి మాన్యంగా ఉన్న పదిఎకరాల పొలాన్ని మిగతా కులస్తులు ఆక్రమించేసుకున్నార్రా! పాపం ఆదేవయ్యని ఆ రామలింగేశ్వరస్వామి కాపాడాలి. ఇక ఆ వల్మీకిగాడి పరిస్థితి తల్చుకుంటే చాల బాధగా ఉంది. అమ్మ అప్పట్లో అన్న మాటలు నన్ను ఆలోచనలో పడేశాయి.

నాలాగ వాడు కూడ ఇంగ్లీషు చదువులు చదువుకొని ఉంటే పోయేది. కానీ ఇప్పుడు ఆపల్లెటూర్లో వాడి రోజులు ఎలాగడుస్తాయో!

చాలా కాలం తర్వాత ఇప్పుడు మా ఆఫీసులో పనిచేస్తున్న అనంత రామం కొడుకు పెళ్లికని అగ్రహారం వచ్చాను.

పాపం దేవయ్యగారు కాలం చేసి చాలా కాలమయిందట.

'విశ్వం...ఎలా ఉన్నారు' చూడగానే నన్ను గుర్తుపట్టాడు వల్మీకి. యాగ్గకానికి వచ్చాడు. మెడలో రుద్రాక్షల ధవళం, నుదుట విభూది ధరించి పట్టుపంచెలో నిండుగా కన్పిస్తున్నాడు. పెళ్లి హడావిడిలో ఉన్నా దగ్గరకూర్చొని నాలుగు మాటలు చెప్పి పోయాడు.

'తర్వాత వెళ్లిపోవద్దు. మా ఇంటికి తప్పక రావాలి!

ఈ చిన్నపల్లెటూరిలో ఏ ఆధారం లేకుండా ఎలా బ్రతుకుతున్నాడో. పైగా ఇప్పుడు వయసు పెరుగుతోంది. బాధ్యతలూ అధికమవుతున్నాయి. దానికి తోడు దేవుడిమాన్యాలు ఏమైనా ఉన్నాయంటే అన్నీ హారతి కర్పూరంలా కరిగిపోయాయి.

000

నూతన దంపతుల్ని ఆశీర్వదించిన తర్వాత వల్మీకి స్కూటరు మీద బయలుదేరాను. ఆనాటి అగ్రహారం అడుగంటిపోయినట్లుంది. పాతతరం అంతరించి పోగా మీలాంటి వారి వలసల పుణ్యమా అంటూ అగ్రహారం ఒక్తి అగ్రహారంగా మిగిలిపోయిం ఉంది. ఇప్పుడు ఇతర కులస్థులు వచ్చి చేరిపోయారు!



ఇప్పుడు నా పిల్లలు పెరిగి పెద్ద వాళ్లయ్యారు కనుక, వాళ్లి పెంపకానికి ఎంతగా పాటుపడాలో, ఎంత ప్రేమగా వాళ్లని చేరదీయాలో, కుటుంబాన్ని కలిసి కట్టుగా వుంచడానికి ఎంత కష్టపడాలో, నేను అర్థం చేసుకోగలను. తల్లి గుండెబలం, అంకితభావం, సహనం, తరతరాలుగా యీ జీవన ప్రవంతిలో కెరటాలై చెలరేగుతోంది. - [illegible]

హీరోహోండా నడుపుతూ నాకు విన్పించేలా అంటున్నాడు.

ఇంటికి తీసుకెళ్లాడు. అప్పుడే తెలతెలవారుతోంది. అతగాడి భార్య ఉదయాన్నే లేచి వీధిముందు కళాపుచల్లి ముగ్గులు పెడుతోంది.

నన్ను పరిచయం చేశాడు. మీ ఆయన నేను బాల్య స్నేహితులమమ్మా! అన్నాను చనువుగా ఇంట్లోకి అడుగు వేస్తూ.

కూర్చోండి! నీల్ కమల్ కుర్చీ చూపిస్తూ అంది ఆమె.

వల్మీకాన్ని ఇప్పుడు దృష్టిపెట్టి చూశాను. అచ్చం ఆనాటి దేవయ్యగారిలా ఉన్నాడు. మెడలో బంగారుతీగతో చుట్టిన రుద్రాక్షమాల, ముఖాన విభూదిరేఖలు, కుడి చేతివేళ్లకు బంగారు ఉంగరాలు, ఎడంచేతికి వాచీ, బ్రాస్‌లెట్.

చూస్తుంటే ఇల్లంతా ఖరీదైన సామాన్లతో నిండి ఉంది. చూస్తుంటే నేననుకొనేంత ధీనావస్థలో లేడని అక్కడ పరిస్థితి చెప్పకనే చెబుతోంది.

వాడి పెద్దవాడికి వీరివల్లి శంభులింగేశ్వర స్వామి దేవాలయంలో అర్చకత్వం. వాడికి ఇద్దరు కొడుకులు. అల్లుడు ఆకివీడు అమృతలింగేశ్వరస్వామిదేవస్థానంలో చేస్తాడు. కూతురు కూడ ఈశ్వరేచ్ఛవలన సంతానవతి అయింది. ఎవరి బ్రతుకులు వాళ్లు చక్కగా బ్రతుకుతున్నారు.

భార్య తీసుకొచ్చిన కాఫీ గ్లాసుని అందించాడు. సహోద్యాయిని చూస్తుంటే తృప్తిగా ఉంది నాకు.

'పంతులుగారూ! రేపు ధనుర్మాస పూజ మా సుబ్బారాయుడిగారిది. దాని నిమిత్తం ఈవెయ్యి రూపాయలు ఇచ్చిరమ్మన్నారు. పొంగలి ప్రసాదానికి దినుసులు వేరేగా పంపుతానని చెప్పమన్నారు."

సాధారణంగానే నా దృష్టి అటుమళ్లింది.

'సంక్రాంతి పండుగరోజు దేవాలయంలో సామూహిక అభిషేకాలు ఏర్పాటుచేశాం! నాయుడిగారితో చెప్పు.

అడగకూడదనుకున్నాను. కానీ ఎందుకో నోరు ఆగలేదు నాకు. ఈ రామలింగేశ్వరస్వామీ మాన్యాలు...

చిన్నగానవ్వాడు.

ఎప్పుడో హరించుకుపోయాయి. చెప్పాలంటే మీగతావారందరూ దేవుడి మాన్యాలను అయనకాడికి ఆక్రమించ పడేశారు. ప్రస్తుతం నాలాంటి

ఒకటి రెండు కొంపలు ఈ ఊరిలో బ్రాహ్మణ్యం లేదనే చెప్పొచ్చు.

'............................'

కానీ గమ్మత్తు ఏమిటంటే మాకు మానాన్న కాలంకంటే ఇప్పుడే బాగుంది. ఏమీన్ రాబడికానీ, ఆదరణకానీ, మా జీవిత ప్రమాణాలుగానీ...

దేవుడి భూములలో పాగావేసిన వర్గాలలోనే భక్తి భావాలు బాగా పెంపొందాయి. మునుపటిలా కాకుండా మమ్మల్ని కనిపెట్టుకున్నారు. నా కొడుకు పెళ్లిచేశారు. కూతురి పెళ్లికి చాలా సహాయం చేశారు. ఈ ఇల్లు కట్టించి ఇచ్చారు. ఇంట్లోవి ప్రతి వస్తువూ ఏదో సందర్భంలో వారు అమర్చి పెట్టినవే!

'............................'

నెలనెలా మంచి జీతం...ధూపదీపనైవేద్యాలకు అన్ని సదుపాయాలు...పర్వదినాలలో ఇక చెప్పనవసరం లేదు. మమ్మల్ని వాళ్ల ఇంటి మనుషుల్లా చూసుకొంటున్నారు. అంతెందుకు తిరగటానికి ఈ మోటారు బైక్ వాళ్లు కొనిచ్చిందే.

'............................'

దేముడి మాన్యాలు ఇప్పుడు లేవు. కానీ భగవంతుడు నేను కూడ చాలా సంతోషంగానే ఉన్నాము.

ప్రతిఏటా ధనుర్మాస కార్యక్రమాలు, కార్తీకమాస సమారాధనలు, లక్షపత్రి పూజలు, దసరా, వినాయక చవితి ఉత్సవాలు, మాసశివరాత్రులు, మహాశివరాత్రులు...ఈ ఊరి దేవాలయానికి నిత్యం పండుగే.

నా అంచనాలలో చాలా తేడా అగుపిస్తోంది.

విశ్వం! అలా దేవాలయంవైపు పోయెద్దాం రండి! దర్శనం చేసుకుందురు' బైక్ స్టార్ట్ చేస్తూ అన్నాడు వల్మీకి.

గుడి ఆవరణ అంతా సందడిగా ఉంది. ఏదో తిరునాళ్ల వాతావరణం నెలకొని ఉంది. దీపాలవెలుగులో రామ లింగేశ్వరుడు వెలిగిపోతున్నాడు. నాలో ఏదో అలౌకిక ఆనందం నెలకొని దానిలోంచి భక్తిభావం పెల్లుబుకుతోంది. నా గోత్రనామాలతో అర్చన చేసి తీర్థప్రసాదాలు అందించాడు. నాకు తోచిన దక్షిణ పళ్లెంలో వేశాను.



'పంతులుగారూ! మా మేస్త్రీ గుడిలో ఏబై కొబ్బరికాయలు కొట్టమని డబ్బులు పంపించాడు. ఒకతను నల్లగా పొడుగ్గా ఉన్నాడు. ఎన్ని ఉన్నాయో తెలియదుగాని వందల నోట్లు చేతిలో పెట్టిపోయాడు.

అరగంట సేపటి నుండి చూస్తున్నాను. ఆచిన్న దేవాలయాన్ని నమ్ముకున్న వల్మీకికి ఇప్పుడు బాగానే ఉంది.

జీవితంలో మనిషి ఓ బలీయమైన ప్రాపకం కోసం, ఆధారం కోసం ప్రాకులాడి దానిని ఏదోవిధంగా సాధించి చేజిక్కించుకున్న తర్వాత సంఘంలో తన స్థాయిని పెంపొందించుకునేందుకు వ్యక్తిగా చీకటి చెలమలకు అతీతంగా ఎదగడానికి తనవంతు సహకారాన్ని, దాతృత్వాన్ని చాటుకుంటూనే ఉంటాడు.

నా చిన్ననాటి రోజుల కన్నా ఇప్పుడు దేవాలయం కళగా ఉంది. స్తబ్ధత తాలూకు ఛాయలు మటుమాయమై చైతన్యం తాలుకు కాంతిరేఖలు ప్రసరిస్తున్నట్లనిపిస్తోంది నాకు.

ఒక్కాసారి నా ఊహలు గతంలోకి వెళ్లాయి.

అప్పుడు దేవుడి మాన్యాలు ఉండేవి. కానీ అన్నీ అంతంత మాత్రంగానే ఉండేవి. ఇప్పుడు అన్నీ అందరూ తీసేసుకున్నారు. కానీ ఆదరణ కొట్టొచ్చినట్లు కన్పిస్తోంది.

అందరూ బాధ్యతల్ని తీసుకుంటున్నారు.

భక్తి ప్రపత్తులు, పాపభీతి, అనిశ్చిత ధోరణి ప్రజలలో బాగాపెరగడంతో అందరూ అన్ని విధాలా సహకరిస్తున్నారు.

మారిన కాలం...మారుతున్న పరిణామాలు నాకు ఒకింత ఆనందాన్ని కలుగ జేస్తుంటే సంతృప్తిగా ముందుకు కదిలాను. ●



నా హృదయ స్పందనలో, జీవన సుఖశాంతులలో, నా వునికిలో సదా వినిపించే 'సుమధుర గీతం' తల్లి. ఎప్పుడైనా ఆ గీతంలోని చరణాలు గుర్తుకు రాకపోవచ్చుకాని, బాణీ మాత్రం నా స్మృతిపథంలో మెదులుతూనే వుంటుంది. - [illegible]